ఘనంగా గణతంత్ర వేడుకలు

జగిత్యాలరూరల్/కోరుట్ల/కోరుట్లరూరల్/మెట్‌పల్లి/మెట్‌పల్లి రూరల్/రాయికల్/ధర్మపురి/సారంగాపూర్/మల్లాపూర్/ఇబ్రహీంపట్నం/కథలాపూర్/పెగడపల్లి/ మల్యాల/బుగ్గారం/వెల్గటూర్/కొండగట్టు/మేడిపల్లి: గణతంత్ర వేడుకలు ఆదివారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. జిల్లా కేంద్రం, పట్టణాలు, మండలకేంద్రాలు, గ్రామాలు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలలు, మున్సిపల్ కార్యాలయాల్లో జాతీయ జెండాలు ఆవిష్కరించారు. పాఠశాలల్లో విద్యార్థుల వేషధారణలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వేడుకల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.


జగిత్యాలలో జెండావిష్కరిస్తున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి


మెట్‌పల్లి: జెండావిష్కరిస్తున్న ఎమ్మెల్యే సంజయ్



జగిత్యాలటౌన్: బీఆర్‌ఎస్ కార్యాలయంలో అధ్యక్షుడు విద్యాసాగర్ రావు..


జగిత్యాల బీజేపీ కార్యాలయంలో..


సారంగాపూర్‌లో జెండావిష్కరిస్తున్న ఎంపీడీవో


మల్లాపూర్ పంచాయతీ కార్యాలయంలో తహసీల్దార్ వీర్‌సింగ్..


కథలాపూర్ మార్కెట్ కార్యాలయంలో..


ఇబ్రహీంపట్నంలో తహసీల్దార్ ప్రసాద్..


జెండావిష్కరిస్తున్న జగిత్యాలరూరల్ ఎంపీడీవో రాజేశ్వరి


పెగడపల్లిలో జెండావిష్కరిస్తున్న తహసీల్దార్ రవీందర్


బుగ్గారం పోలీస్‌స్టేషన్ లో ఎస్సై..


వెల్గటూర్‌లో ఎంపీవో శ్రీనివాస్..


నాచుపల్లి జేఎన్‌టీయూలో ప్రిన్సిపాల్ ప్రభాకర్


ధర్మపురి మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్..


కోరుట్లలో జెండావిష్కరిస్తున్న జువ్వాడి నర్సింగరావు


జగిత్యాల రూరల్ మండలం పొరండ్లలో..


జగిత్యాల మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్..


రాయికల్ తహసీల్దార్ కార్యాలయంలో..


కోరుట్ల ఆర్డీవో కార్యాలయంలో జెండావిష్కరణ

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

• ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాలరూరల్: అర్హులైన నిరుపేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. జగిత్యాల రూరల్ మండలం కండ్లపల్లి, జగిత్యాల అర్బన్ మండలం హస్నాబాద్ గ్రామాల్లో సంక్షేమ పథకాల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా చాలామంది నిరుపేదలు రేషన్‌కార్డుల కోసం ఎదురుచూస్తున్నారని, ప్రస్తుతం ప్రజా పాలనలో రేషన్‌కార్డులు మంజూరు కావడంతో వారికి ఆత్మస్థైర్యం పెరిగిందన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, మండల ప్రత్యేకాధికారి నరేశ్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ రమాదేవి, ఎంపీవో రవిబాబు, అధికారులు పాల్గొన్నారు.


లబ్ధిదారులకు సంక్షేమ పథకాల మంజూరు పత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

ప్రజలకు సేవ చేయడం గొప్ప వరం

రాయికల్: నిరుపేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రాయికల్ బల్దియాను ఎంతో అభివృద్ధి చేశామని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. రాయికల్ పట్టణంలో ఓపెన్ జిమ్, గ్రంథాలయ నిర్మాణాలకు భూమిపూజ చేసి, రూ.1.20 కోట్లతో నిర్మించిన మున్సిపల్ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ పాలకవర్గ వీడ్కోలు సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రజలకు సేవ చేయడం గొప్ప వరమని, మొట్టమొదటి పాలకవర్గంగా ప్రజలకు ఐదేళ్ల పాటు సేవ చేయడం మరిచిపోలేని అనుభూతి అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు, వైస్ చైర్మన్ రమాదేవి, తహసీల్దార్ ఖయ్యూం, ఎంపీడీవో చిరంజీవి,కమిషనర్ జగదీశ్వర్‌గౌడ్ పాల్గొన్నారు.

సేవా దృక్పథంతోనే ఆపరేషన్లు

జగిత్యాల: సేవా దృక్పథంతోనే వృద్ధులకు ఆపరేషన్లు చేసినట్లు ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. ఆదివారం పలువురు వృద్ధులకు ఉచితంగా కంటి ఆపరేషన్లు చేశారు. కంటి ఆపరేషన్లు చేసుకునేది ఉంటే నేరుగా ఆస్పత్రికి రావాలని, ఆపరేషన్లతో పాటు, ఉచితంగా మందులు అందజేస్తామని తెలిపారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

• ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్


ల్యాగలమర్రిలో ప్రొసీడింగ్ అందిస్తున్న విప్

పెగడపల్లి: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు సాగుతుందని ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. పెగడపల్లి మండలం ల్యాగలమర్రిలో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసాకు సంబంధించిన నాలుగు పథకాలను ఆదివారం రాత్రి ప్రారంభించి లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ గత ప్రభుత్వం పదేళ్ల కాలంలో ఒక రేషన్ కార్డు ఇవ్వలేక పోయిందని, రేషన్‌కార్డులు లేక పథకాలకు దూరమయ్యారన్నారు. అర్హులకు ప్రభుత్వ ఫలాలు అందించే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి మనోహర్, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ రవీందర్, ఏవో శ్రీకాంత్, ఎంపీవో మహేందర్, డిప్యూటీ తహసీల్దార్ లాస్యశ్రీ, నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేత

మల్యాల: మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలికల పాఠశాల విద్యార్థులకు స్థానికుడు దొంతరవేని శేఖర్ రూ.15వేల విలువ గల బహుమతులు అందజేశారు.

పేదలకు ప్రభుత్వ పథకాలు అందిస్తాం

ఇబ్రహీంపట్నం: పేదలకు ప్రభుత్వం పథకాలు అందించేందుకు ప్రజాపాలన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డీఆర్‌డీవో, మండల ప్రత్యేకాధికారి రఘువరన్ అన్నారు. మండలంలోని ఎర్రాపూర్ 4 సంక్షేమ పథకాలు ప్రారంభించి లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలు అందచేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, తహసీల్దార్ ప్రసాద్, డిప్యూటి తహసీల్దార్ ప్రసాద్, వివిధ శాఖల అధికారులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


ప్రొసీడింగ్ పత్రాలు అందిస్తున్న డీఆర్‌డీవో రఘువరన్

గ్రామస్తుల ఆందోళన

అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు, మంజూరు కాలేదని స్థానిక నాయకులతో వాగ్వివాదానికి దిగారు. అర్హులందరికీ పథకాలు వస్తాయని కాంగ్రెస్ నాయకులు సర్దిచెప్పడంతో వివాదం సద్దుమణిగింది.

పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

మెట్‌పల్లిరూరల్: పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు అన్నారు.మెట్‌పల్లి మండలం విట్టంపేట గ్రామాన్ని పైలెట్ గ్రామంగా ఎంపిక చేయగా ఆదివారం నాలుగు పథకాలను ప్రారంభించి లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలు అందించారు. జాబితాలో తమ పేరు లేకపోవడంతో పలువురు ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి సత్యనారాయణ, తహసీల్దార్ శ్రీనివాస్,ఎంపీడీవో మహేశ్వర్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.


ప్రొసీడింగ్ పత్రాలు ఇస్తున్న నర్సింగరావు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు


కోరుట్ల రూరల్: అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని, ఎవరూ ఎలాంటి ఆందోళన చెందవద్దని కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. మండలంలోని సర్పరాజ్‌పూర్‌లో 4 పథకాల ప్రారంభోత్సవంలో పాల్గొని మాట్లాడారు. లబ్ధిదారులకు మండల ప్రత్యేక అధికారి డీఎఫ్ఓ రవి ప్రసాద్ మంజూరు పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌కు స్టడీ చైర్లు, సౌండ్ సిస్టం అందజేత

మల్లాపూర్/రాయికల్ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌కు యూఎస్ ఎన్‌ఆర్‌ఐ అల్లాడి శ్రీనివాస్ రూ.2.3లక్షల విలువ గల స్టడీ చైర్లు, సౌండ్ సిస్టంను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రతి విద్యార్థి చిన్నప్పటి నుండే కష్టపడేతత్వాన్ని అలవర్చుకుని ఒక గొప్ప లక్ష్యం వైపు అడుగులు వేస్తే తాను చదివిన పాఠశాలకు, కన్న తల్లిదండ్రులకు, పుట్టిన ఊరితో పాటు దేశానికి గర్వకారణంగా నిలిచిపోవచ్చన్నారు.కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ తేజశ్విని, ఆధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాయికల్ మండలంలోని అల్లీపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు లో 2001-02,2024-25 లో పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థులు అంతా కలిసి50 వేల విలువగల సౌండ్ సిస్టం ఆదివారం అందజేశారు.

రక్తదానానికి ముందుకు రావాలి



మెట్‌పల్లి: ఆపదలో రక్తం అవసరమున్న వారిని ఆదుకోవడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ గంగసాగర్ సూచించారు. పట్టణంలోని దుబ్బవాడలో ఆదివారం అల్ హుదా వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఇందులో పలువురు యువకులు పాల్గొని రక్తం దానం చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఒజ్జెల బుచ్చిరెడ్డి, ఆగ సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

బల్దియా సిబ్బంది సేవలు వెలకట్టలేనివి

జగిత్యాల: బల్దియా సిబ్బంది సేవలు వెలకట్టలేనివని మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి అన్నారు. ఆదివారం మున్సిపల్ కార్మికులు పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు. అనంతరం చైర్‌పర్సన్ మాట్లాడు, పట్టణంలో ప్రజల ఆరోగ్య పరిరక్షణకు పరిశుభ్రతకు కృషి చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలు అభినందనీయమని, వారి సేవలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చరణ్, అనిల్, మారుతి పాల్గొన్నారు.


చెర్‌పర్సన్‌ను సన్మానిస్తున్న బల్దియా సిబ్బంది

పద్మశాలీలు ఐక్యత చాటాలి

పద్మశాలీలు ఐక్యత చాటాలని మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి అన్నారు. పాలకవర్గం గడువు ముగిసిన సందర్భంగా చైర్‌పర్సన్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పద్మశాలీలు రానున్న రోజుల్లో ఐక్యతను చాటి రాజ్యాధికారం సాధించుకుందామన్నారు. కార్యక్రమంలో పద్మశాలీ సేవా సంఘం అధ్యక్షుడు బోగ గంగాధర్, కౌన్సిలర్లు నవీన్, రాము, లావణ్య, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రెస్ క్లబ్ జేఏసీ నూతన కార్యవర్గం

రాయికల్: మండల ప్రెస్ క్లబ్ జేఏసీ నూతన కార్యవర్గంను ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వాసరి రవి ,ప్రధాన కార్యదర్శిగా కడకుంట్ల జగదీశ్వర్, కోశాధికారిగా మచ్చ శేఖర్, ఉపాధ్యక్షులుగా చింతకుంట సాయికుమార్, నాగిరెడ్డి రఘుపతి, సంయుక్త కార్యదర్శి గంగాధర్ సురేశ్, సాంస్కృతిక కార్యదర్శిగా ఏద్దండి ముత్యపు రాజు, నిజనిర్ధారణ కమిటీ సభ్యులుగా సింగిడి శంకర్, నాగమల్ల శ్రీకర్, పటేల్ నరేందర్ రెడ్డి ,గుర్రాల వేణు,ఎండీ ముజాఫర్, బోంగోని శ్రీనివాస్, బొమ్మ కంటి వెంకటరమణ, సయ్యద్ రసూల్, ఎనుగంటి రవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.


మండల క్లబ్ కార్యవర్గం..

రాయికల్: మండల క్లబ్ కార్యదర్శిగా ఇటిక్యాల గ్రామానికి చెందిన మహ్మద్ రుక్కు, సంయుక్త కార్యదర్శి గట్టురమేశ్, నర్సయ్య, కోశాధికారి సింగని రమేశ్, సాంస్కృతిక కార్యదర్శి గా వాసరిరవి, క్రీడల కార్యదర్శిగా బత్తినిభూమయ్య, కార్యవర్గ సభ్యులుగా భూసనవేణిశ్రీనివాస్, చౌడారపు లక్ష్మీనారాయణ, ఏలేటి నర్సింహరెడ్డి, గంపఆనందం, కొత్తపెల్లిప్రసాద్, బోంగినిభూమాగౌడ్, ఆర్మూరి నరేందర్, కుంట జీవన్‌రెడ్డి, గౌరవ సలహాదారులుగా ఎద్దండిలింగారెడ్డి, చల్లశేఖర్ ఎన్నికైనట్లు ఎన్నికల కమిటీ కన్వీనర్ మోర హన్మాండ్లు తెలిపారు.

పొరండ్లలో క్రికెట్ టోర్నమెంట్

జగిత్యాలరూరల్: జగిత్యాల రూరల్ మండలం పొరండ్లలో శాంతి పిల్లల జనరల్ ఆస్పత్రి ఆధ్వర్యంలో మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు కళ్లెం దీపక్ రెడ్డి మాట్లాడుతూ యువతలో తమ నైపుణ్యాన్ని వెలికితీసేందుకు క్రికెట్ టోర్నమెంట్ ఎంతో దోహదపడుతుందన్నారు. మొదటి స్థానం సాధించిన కన్నాపూర్ జట్టుకు బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో పాగళ్ల సంధ్యారాణి, సునీత, క్రీడాకారులుపాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత



జగిత్యాలరూరల్: జగిత్యాల రూరల్ మండలంలోని కల్లెడ, సబ్‌స్టేషన్ పరిధిలోని తక్కళ్లపల్లి, సంగంపల్లి, సోమన్‌పల్లి, హబ్సీపూర్, గుర్రాజ్‌పల్లి గ్రామాల్లో సోమవారం ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఎఈ బి.సుందర్ తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.


‘వెయ్యి గొంతులు-లక్ష డప్పులు’ విజయవంతం చేయాలి

మల్లాపూర్: వర్గీకరణ అమలు చేయడమే లక్ష్యంగా నిర్వహించనున్న వెయ్యి గొంతులు-లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు మారంపెల్లి శ్రీధర్ అన్నారు. మండలంలోని ఒబులాపూర్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 30 ఏళ్లుగా జరుగుతున్న సామాజిక న్యాయ పోరాటానికి మద్దతుగా నిలిచిన బీసీ, ఓసీ, ఎస్టీ మేధావులు, కళాకారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ అమలు కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్న మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో వచ్చే ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన వెయ్యి గొంతులు-లక్ష డప్పులు కార్యక్రమానికి మాదిగ కుల సభ్యులు ప్రతి ఒక్కరు చంకన డప్పు వేసుకుని తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాదిగ కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు ఎర్ర రమేశ్, ఎంఆర్పీఎస్ జిల్లా నాయకులు మోర్తాడ్ రాజశేఖర్, నాయకులు కోరుట్ల రమేశ్, భానుప్రకాశ్, కోరుట్ల రాకేశ్, బద్దెన రాజం, చిన్నసాయన్న, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మారంపెల్లి శ్రీధర్

నిజమైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు

మల్లాపూర్: అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందజేస్తామని మెట్‌పల్లి ఆర్డీవో శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మల్లాపూర్ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అంతడుపుల పుష్పలత, తహసీల్దార్ వీర్‌సింగ్, ఎంపీడీవో శశికుమార్‌రెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఆర్డీవో

సారంగాపూర్: బీర్‌పూర్ మండలం చిత్రవేణిగూడెం గ్రామంలో ఆదివారం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను అధికారులు అందజేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి దేవప్రసాద్, తహసీల్దార్ ముంతాజొద్దీన్, ఎంపీడీవో లచ్చాలు, ఎస్సై కుమారస్వామి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.